# పత్రికా ప్రకటన

**తేది:13.08.2021**

భారతదేశం విజయవంతంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ స్వతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునే సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయం "ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్" అన్న కార్యక్రమాన్ని శుక్రవారంనిర్వహించింది. వర్సిటీ మెయిన్‌గేటు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం మన స్వతంత్ర భారతదేశమన్నారు. ఎందరో నాయకులు, సంఘసంస్కర్తలు, కళాకారుల కృషి ఫలితమే మన దేశ స్వాతంత్ర్యం అని తెలిపారు. లక్షలాది ప్రజలు తమ సర్వస్వం త్యాగం చేయగా సాధించుకున్నదే స్వతంత్ర భారతదేశమన్నారు. మన దేశ అభ్యున్నతికి మహాత్మాగాంధీ, వీరేశలింగం పంతులు, రాజారామ్ మోహన్‌రాయ్, గురజాడ అప్పారావు, ఝాన్సీలక్ష్మీభాయి, కస్తూరిబాయి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాలగంగాధర తిలక్, నెహ్రూ, లాలా లజపతిరాయ్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, గరిమెళ్ళ సత్యనారాయణ, కృష్ణశాస్త్రి, రవీంద్రనాథ్ ఠాగూర్, బంకించంద్ర చటర్జి, బాబు రాజేంద్రప్రసాద్ లాంటి ఎందరెందరో మహానుభావుల, త్యాగమూర్తుల అనన్య సామాన్య సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. ఈ నాటి "ఫిట్ ఇండియా ఫ్రీడం రన్" ఆనాటి 'ఉప్పు సత్యాగ్రహం'ను గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తిని చాటుకున్న సిబ్బందిని ఆయన అభినందిస్తూ వారు కూడా ఈ కార్యక్రమంలో ముందుకు నడిచారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వేణుగోపాల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్విటర్ బాబు, డీన్ ఆచార్య శ్రీనివాస కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్‌ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


Dravidian University
DRAVIDIAN UNIVERSITY
#FitIndiaFreedomRun
Take the Pledge
FITNESS KI DOSE
AADHA GHANTA ROZ
my GOV
मेरी सरकार



FIT INDIA
my GOV मेरी सरकार
DRAVIDIAN UNIVERSITY
#FitIndiaFreedomRun
Take the Pledge
FITNESS KI DOSE
AADHA GHANTA ROZ
13th August 2021


DRAVIDIAN UNIVERSITY
#FitIndiaFreedomRun
Take the Pledge
FITNESS KI DOSE
AADHA GHANTA ROZ
13th August 2021



DRAVIDIAN UNIVERSITY
#FitIndiaFreedomRun
Take the Pledge
FITNESS KI DOSE
AADHA GHANTA ROZ
13th August 2021


DRAVIDIAN UNIVERSITY
#FitIndiaFreedomRun
Take the Pledge
FITNESS KI DOSE
AADHA GHANTA ROZ
13th August 2021